




TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

సోమవారం జూన్ 10,2024






సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూన్ 10,2024 పేజీలు :8 వెల :రూ 6/-


# మోడీ అనే నేను

## ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం

## కొలువు దీరిన మోడీ 3.0

**72 మందితో కేబినెట్**

72 మందితో కేంద్ర మంత్రివర్గం కొలువుదీరగా.. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా, మిగతావారు స్వతంత్ర, సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్‌లు కూడా క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.



## స్పెషల్ అట్రాక్షన్ చంద్రబాబు,



## ఏపికి పెద్దపీట







## తెలంగాణ నుంచి కిషన్ రెడ్డి, బండి సంజయ్





**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా 72 మందితో కొత్త మంత్రివర్గం ఏర్పాటైంది. వీరిలో 30 మంది క్యాబినెట్, ఐదుగురు స్వతంత్ర, 36 సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీరితో ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో అట్టహాసంగా కొనసాగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం.. 8వేల అతిథులతో కిక్కిరిసిపోయింది.

**30 మంది కేబినెట్ మంత్రులు..**

మొత్తం 72 మందితో కేంద్ర మంత్రివర్గం కొలువుదీరగా.. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా, మిగతావారు స్వతంత్ర, సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్‌లు కూడా క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఐదేళ్ల తర్వాత తిరిగి మంత్రివర్గంలోకి వచ్చారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌లు మోదీ కేబినెట్‌లోకి తొలిసారి అడుగుపెట్టారు. భాజపా సీనియర్ నేతలు పీయూష్ గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ వంటి నేతలు మంత్రివర్గంలో తిరిగి చోటు దక్కించుకున్నారు. మొన్నటివరకు రాజ్యసభ సభ్యులుగా ఉన్న వీరు.. తాజా లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్, అశ్వినీ వైష్ణవ్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, జుయల్ ఓరం వంటి భాజపా నేతలకు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

**మిత్రపక్షాలకు ఐదు..**

భాజపా మిత్రపక్షానికి క్యాబినెట్‌లో చోటు లభించింది. మిగతా 2 పేజీలో

## అక్షర యోధుడికి కన్నీటి వీడ్కోలు

## అధికార లాంచనలతో అంత్యక్రియలు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు భౌతిక కాయానికి నేడు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తిచేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు.రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి.

**హాజరైన సినీ రాజకీయ ప్రముఖులు.**

అంత్యక్రియల్లోటిడిపి అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు భాజపా ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. ఏపీ నుంచి కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామకృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతి వనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. ఈ సందర్భంగా ఆయన విషాద వదనంతో కనిపించారు..

## ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాలుగు, ఐదు పథకాలను ముగ్గురితో కూడిన సాంకేతిక బృందానికి అప్పగిస్తామన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం... కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. "అధికారంలోకి రాకముందు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ పాదయాత్ర చేశారు. కానీ, పదేళ్ల అధికారంలో ఉన్నా ఆ ఊసే ఎత్తలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయించాం. రైతు కమిటీలకు అప్పగిస్తే... సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించ మిగతా 2 పేజీలో

## రైతుల ఖాతాల్లో రూ.10,355 కోట్లు

### ధాన్యం అమ్మిన మూడు రోజుల్లోనే నగదు జమ

### వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయగా, 6,345 కేంద్రాల ద్వారా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ధాన్యం విక్రయించిన 8,35,109 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,355.18 కోట్లు జమచేసినట్టు వెల్లడించింది. వడ్లు అమ్మిన మూడు రోజుల్లోనే డబ్బు ఖాతాలో వేసినట్టు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసారి ధాన్యం సేకరణలో జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, సిరిసిల్ల, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, జనగామ జిల్లాలు ముందంజలో ఉన్నాయని తెలిపింది. మిగతా 2 పేజీలో






అక్షర విజేత
సోమవారం జూన్ 10,2024
హైదరాబాద్

## రైతుల ఖాతాల్లో రూ.10,355 కోట్లు



అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయగా, 6,345 కేంద్రాల ద్వారా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ధాన్యం విక్రయించిన 8,35,109 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,355.18 కోట్లు జమచేసినట్టు వెల్లడించింది. వడ్లు అమ్మిన మూడు రోజుల్లోనే డబ్బు ఖాతాలో వేసినట్టు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసారి ధాన్యం సేకరణలో జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, సిరిసిల్ల, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, జనగామ జిల్లాలు ముందంజలో ఉన్నాయని తెలిపింది.

'గత ప్రభుత్వ హయాంలో ఏప్రిల్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేవి. ఈసారి దాదాపు రెండు వారాల ముందుగా మార్చి 25 నుంచే ప్రారంభించాం. జూన్ 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. రాష్ట్రంలో చాలాచోట్ల సేకరణ ప్రక్రియ పూర్తయింది. మరో 10 రోజులపాటు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశం ఉందని పౌరసరఫరాల శాఖ అంచనా వేస్తోంది. ఆలస్యంగా పంటలు వేసిన రైతులకు ఇబ్బంది తలెత్తకుండా నెలాఖరు వరకు అవసరమైన చోట్ల కేంద్రాలు తెరిచి ఉంచాలని ఆదేశాలు జారీ చేశామని' వివరించింది. యాసంగి సీజన్‌లో దాదాపు 75.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని పౌరసరఫరాల శాఖ తొలుత అంచనా వేసిందని, మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువ సొమ్ము లభించడం, ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మంచి ధరకు కొనుగోలు చేయడం వల్ల అంచనా వేసిన విధంగా ధాన్యం రాలేదని' సర్కారు వివరించింది.

## తెలంగాణ గ్రూప్-4 మెరిట్ జాబితా విడుదల..

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ ప్రక్రియలో కీలకమైన ధ్రువపత్రాల పరిశీలనకు టీజీపీఎస్సీ తేదీని ఖరారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన మెరిట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులు ఈనెల 13 నుంచి వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకునేందుకు కమిషన్ అవకాశం కల్పించింది. ధ్రువపత్రాల పరిశీలనకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలని సూచించింది. వారిని మాత్రమే విడతల వారీగా ధ్రువపత్రాల పరిశీలనకు అనుమతిస్తామని పేర్కొంది. అభ్యర్థులు వెరిఫికేషన్‌కు హాజరుకావాల్సిన రోజువారీ తేదీలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని తెలిపింది.

జాబితా కోసం క్లిక్ చేయండి

పరిశీలన కోసం అవసరమైన పత్రాలన్నీ సిద్ధం చేసుకోవాలని అభ్యర్థులకు కమిషన్ సూచించింది. కులధ్రువీకరణ, బీసీ నాన్ క్రీమీలేయర్, దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు, ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు స్టడీ/నివాస ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2021-22 ఏడాదికి సంబంధించిన ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రంతోపాటు అవసరమైన పత్రాలన్నీ దగ్గర ఉంచుకోవాలని తెలిపింది. ధ్రువీకరణ పత్రాల పరిశీలన సమయంలో తప్పనిసరిగా ఈ పత్రాలన్నీ సమర్పించాల్సి ఉంటుందని.. అభ్యర్థులకు అదనపు గడువు ఇవ్వబోమని ఇప్పటికే టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.

## ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా 72 మందితో కొత్త మంత్రివర్గం ఏర్పాటైంది. వీరిలో 30 మంది క్యాబినెట్, ఐదుగురు స్వతంత్ర, 36 సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీరితో ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో అట్టహాసంగా కొనసాగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం.. 8వేల అతిథులతో కిక్కిరిసిపోయింది.

### 30 మంది కేబినెట్ మంత్రులు..

మొత్తం 72 మందితో కేంద్ర మంత్రివర్గం కొలువుదీరగా.. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా, మిగతావారు స్వతంత్ర, సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్‌లు కూడా క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఐదేళ్ల తర్వాత తిరిగి మంత్రివర్గంలోకి వచ్చారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌లు మోదీ కేబినెట్‌లోకి తొలిసారి అడుగుపెట్టారు. భాజపా సీనియర్ నేతలు పీయూష్ గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ వంటి నేతలు మంత్రివర్గంలో తిరిగి చోటు దక్కించుకున్నారు. మొన్నటివరకు రాజ్యసభ సభ్యులుగా ఉన్న వీరు.. తాజా లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్, అశ్వినీ వైష్ణవ్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, జుయల్ ఓరం వంటి భాజపా నేతలకు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

### మిత్రపక్షాలకు ఐదు..

భాజపా మిత్రపక్షానికి క్యాబినెట్‌లో చోటు లభించింది. జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) అధినేత జితిన్ రాం మాంఝీ, జేడీయూ నేత లలన్ సింగ్, తెదేపా నుంచి కె.రామ్మోహన్ నాయుడు, ఎల్‌జేపీ-ఆర్‌వీ నేత చిరాగ్ పాసవన్‌లు మంత్రులుగా ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. ఐదు మిత్రపక్షాలకు ఒక్కో కేబినెట్ మంత్రి చొప్పున ప్రాధాన్యం ఇచ్చినట్లయ్యింది. వీరిలో కుమారస్వామి, మాంఝీలు మాజీ ముఖ్యమంత్రులు.

### మోదీ పూర్తి జట్టు ఇదే

క్యాబినెట్: నరేంద్రమోదీ, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, ఎస్. జై శంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, సర్బానంద సోనోవాల్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, జుయల్ ఓరం, గిరిరాజ్ సింగ్, అశ్వనీ వైష్ణవ్, జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, గజేంద్రసింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి, కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్, మన్‌సుఖ్ మాండవీయ, కిషన్ రెడ్డి, ఇంద్రజీత్ సింగ్, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘవాల్, ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్, రామ్మోహన్ నాయుడు, జేడీఎస్ నేత కుమారస్వామి, జితన్ రాం మాంఝీ, జేడీయూ నేత లలన్ సింగ్, ఎల్జేపీ నేత చిరాగ్ పాసవాన్
సహాయ మంత్రులు: జయంత్ చౌదరి, జితిన్ ప్రసాద్, శ్రీపాద్ యశో నాయక్, పంకజ్ చౌదరి, క్రిషన్ పాల్, రాందాస్ అఠవలే, రామ్‌నాథ్ ఠాకూర్, నిత్యానంద్ రాయ్, అప్నాదళ్ అధ్యక్షురాలు అనుప్రియా పటేల్, సోమన్న, పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్పీ సింగ్ బఘేల్, శోభా కరంద్లాజే, కీర్తి వర్ధన్ సింగ్, బీఎల్ వర్మ, శాంతను ఠాకూర్, సురేశ్ గోపి, ఎల్ మురుగన్, అజయ్ తంప్టా, బండి సంజయ్, కమలేశ్ పాసవాన్, భగీరథ్ చౌదరి, సతీశ్ చంద్ర దూబె, సంజయ్ సేథ్, రవ్‌నీత్ సింగ్, దుర్గాదాస్ ఉయికె, రక్షా నిఖిల్ ఖడ్సే, సుఖాంత్ మజుందార్, సావిత్రి ఠాకూర్, తోకన్ సాహు,
రాజ్ భూషణ్ చౌధరి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, హర్ష మల్హోత్రా, నిముబెన్ బంభానియా, మురళీధర్ మొహోల్, జార్జ్ కురియన్, పబిత్ర మార్గెరెటా

### ఖర్గే మినహా విపక్ష నేతలు దూరం..

మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్ష నేత మల్లికార్జున ఖర్గే హాజరుకాగా.. పలు విపక్ష పార్టీలు ఇందుకు హాజరుకాలేదు. రాజకీయ, వ్యాపార, సినీ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు.

### ప్రముఖుల సందడి..

మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వ్యాపార, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, షారుక్ ఖాన్, రజనీకాంత్, అక్షయ్ కుమార్, రవీనా టండన్, అనుపమ్ ఖేర్, విక్రాంత్ మస్సే వంటి ప్రముఖులు విచ్చేశారు. వీరితోపాటు అంబానీ కుమారులు అనంత్, ఆకాశ్, అల్లుడు ఆనంద్ పిరమల్ రాగా.. గౌతమ్ అదానీ సతీమణి ప్రీతి, సోదరుడు రాజేశ్ అదానీలు హాజరయ్యారు.

### విదేశీ అతిథులు..

భారత ప్రధానిగా వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారోత్సవానికి పొరుగు దేశాధినేతలు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, మాల్దీవుల అధ్యక్షుడు మొహ్మద్ ముయిజ్జు, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని ప్రచండ, మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగ్‌నౌద్, భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫిఫ్‌లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. మొత్తంగా దాదాపు 8వేల మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాలుగు, ఐదు పథకాలను ముగ్గురితో కూడిన సాంకేతిక బృందానికి అప్పగిస్తామన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం... కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు.



"అధికారంలోకి రాకముందు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ పాదయాత్ర చేశారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ ఊసే ఎత్తలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయించాం. రైతు కమిటీలకు అప్పగిస్తే... సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించడంలేదు. వాటిని బాగు చేయడానికి ఏళ్ల సమయం పడుతోంది. ఫలితంగా పథకాలు పూర్తి సామర్థ్యం మేరకు పనిచేయడం లేదు. అందుకే ప్రతి నాలుగైదు ఎత్తిపోతలకు ఒక ఫిట్టర్, ఆపరేటర్, ఎలక్ట్రీషియన్‌ను తాత్కాలిక పద్ధతిలో నియమించాలని నిర్ణయించాం. ఈ ప్రత్యేక సాంకేతిక బృందాల జీతభత్యాలను ప్రభుత్వమే భరిస్తుంది. తొలుత దీన్ని ప్రయోగాత్మకంగా ఒకటి, రెండు జిల్లాల్లో అమలు చేస్తాం. దీనివల్ల ఆయా ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో పనిచేసి మొత్తం ఆయకట్టుకే కాకుండా అదనపు ఆయకట్టుకు సైతం నీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే అన్ని రేషన్ కార్డులకు సన్నబియ్యం ఇవ్వాలనే యోచన కూడా చేస్తున్నాం" అని మంత్రి ఉత్తమ్ వివరించారు.

## బాసర అమ్మవారి టెంపుల్‌లో నకిలీ పాసులు




అక్షర విజేత : నిర్మల్ జిల్లా // బాసర

నిర్మల్ జిల్లా :-బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మొట్టమొదటిసారిగా విఐపి పాసుల కలకలం రేపింది.... శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఓ గుర్తుతెలియని వ్యక్తి భక్తులకు విఐపి పాసులను అప్పజెప్పి డబ్బులు దండుకున్నట్లు ఆలయ ఈవో విజయ రామారావు దృష్టికి వచ్చింది.ప్రధాన ఆలయం ద్వారాం వద్ద విధులు నిర్వహిస్తున్న ఈవో. విజయ రామారావు తోపాటు హొంగార్డ్ నకిలీ విఐపి పాసును ఓ భక్తుడు నుండి రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. దీంతో భక్తుడిని నిలదీయగా డబ్బులు పెట్టి తీసుకున్నానని సమాధానం ఇచ్చారు.ఏదేమైనా ఆలయ ప్రతిష్టతను దిగజారే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని,భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి విఐపి పాసులను ఎవరు నమ్మవద్దు అని ఈవో. విజయరామరావు భక్తులకు సూచించారు.

## నీట్ లో మెరిసిన నిహారిక గౌడ్...

### పూర్వ అధ్యాపకుల ఘన సన్మానం,







అక్షర విజేత, మరికల్/ధన్వాడ:

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన పతంగి బాలరాజ్ గౌడ్ కుమార్తె నీహారిక గౌడ్ కి నీట్ 2024 ఫలితాల్లో 720 కి గాను 601 మార్కులతో ఆలిండియా 79071 ర్యాంకు సాదించిన సందర్భంగా తండ్రికి విద్య బోధించిన ఉపాధ్యాయుల చేతులు మీదుగా సన్మానం జరగడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా తన తోటి మిత్రులు ఈ విషయం పై స్పందించి నిహారిక గౌడు కు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి డాక్టర్ గా రాణించి తల్లిదండ్రుల పేరుతో పాటు మరికల్ మండల పేరును కూడా తెలంగాణ రాష్ట్ర మొత్తం తెలిసే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## అమెజాన్ వారి ఆర్థిక సహాయంతో బాల వికాస ఆధ్వర్యంలో రుతుస్రావం పై అవగాహన




అక్షర విజేత మరిపెడ:-

బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మహిళలు నెలసరి సమయంలో మెనుస్ట్రువల్ కప్ లను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బాలవికాస ప్రతినిధి దావారి వసంత ఆదివారం బాల వికాస ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతు మహిళలు నెలసరి సమయంలో పాడ్స్ ను ఉపయోగించడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాన్సర్ తో పాటు వాతావరణం కాల్యుష్యం ఏర్పడుతుందన్నారు. వాతావరణం సైతం మనం కాపాడుకోవాలని సూచించారు. మహిళలకు . మెన్స్ వల్ కప్ లను ఉపయోగించడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని,అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. 120 మందికి మెన్స్ వెల్ కప్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట పట్టణం ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సురభి మెడికల్ కాలేజ్, మిట్టపల్లి వెల్కటూర్ ఎక్స్ రోడ్ .టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్. గర్ల్స్ జూనియర్ కాలేజ్ లలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ గ్రూప్ వన్ ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, డీసీపీ అడ్మిన్ ఎస్ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపి మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని అక్షర యోధుడు రామోజీరావు

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్

### నివాళులు అర్పించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



అక్షర విజేత మందమర్రి

ఈనాడు, మీడియా గ్రూప్ సంస్థల అధినేత, అక్షర యోధుడు, పద్మ విభూషణ్ చెరుకూరి రామోజీ రావు శనివారం అనారోగ్యం కారణంగా కన్ను మూసారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు రామోజీ రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పత్రికా రంగాని కొత్త పుంతలు తొక్కించి ప్రభుత్వాలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అలుపెరగకుండా తన అక్షర ప్రస్థానాన్ని కొనసాగించిన అక్షర యోధుడు రామోజీ రావు అని కొనియాడారు. సినిమా, వ్యాపార, డిజిటల్ మీడియా అనేక రంగాలలో తనదైన ముద్రను వేసి ఎంతో మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోను నిర్మించి తెలంగాణ కీర్తిని చాటారని అన్నారు. అలాంటి అక్షర యోధుడు మన మధ్య లేకపోవడం భాదకరమని ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్, ఉపాధ్యక్షులు ఉప్పులేటి నరేష్, సకినాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్రే శ్రీనివాస్, కోశాధికారి బూర్ల రాజ్ కుమార్, కొక్కుల సారంగపాణి, మర్రి దేవేందర్ కుమార్, శ్రీ రామోజు సంతోష్ చారి, కుమ్మరి రమేష్ లు పాల్గొన్నారు.

## నర్సాపూర్ బివిఆర్ఐటిలో గ్రూప్ వన్ ఎగ్జామ్

### ఏలాంటి ఎలక్ట్రానిక్స్ , షు , బంగారు ఆభరణాలు లాంటి వస్తువులను నిరాకరణ

### 10 గంటల వరకే అనుమతి క్షణమాలసమైన గేట్ లోపలికి నో ఎంట్రీ



అక్షర విజేత రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ ప్రాంతంలోని బి.వి.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశా లలో గ్రూప్ వన్ ప్రీలి మినరీ ఎంట్రెన్స్ ఎగ్జా మ్ ఉదయం 8:30 నుండి పరీక్ష కేంద్రానికి విద్యార్థులు రాక మొదలైంది. ఈ పరీక్ష కేంద్రంలో మూడు సెంటర్లు 800 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా విద్యార్థులు సమయానికి వచ్చి పరీక్ష కేంద్రం లోనికి వెళ్లారు ఒక ఒక విద్యార్థి 10 :05 నిమిషాల తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోని అనుమతి ఇవ్వలేదు. పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ వస్తువులు, బంగారు ఆభరణాలు, షు, మొబైల్ ఫోన్ లాంటి వస్తువులు అనుమతి ఇవ్వలేదు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తులో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, నర్సాపూర్ ఎస్సై శ్రీనివాస్, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, చిలిపి చెడు ఎస్సై షేక్ మహబూబ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ముగిసినందున ఈ నెల 10 వ తేదీ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట

ఈనెల 10వ తేదీ సోమవారం నాడు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఒక ప్రకటన తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసినందున ఈ నెల 10 వ తేదీ సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సమాదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు ఈ అవకాశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మినీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

అక్షర విజేత మరిపెడ:-

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం (బాలికల) లో 2024- 25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని ఏవి రాజ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటవ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు 6 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఒకటవ తరగతిలో 30 సీట్లు, 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకులం ఉన్న మరిపెడ మండలానికి చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపికైన విద్యార్థినులకు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, బెడ్ షీట్స్, దుస్తులు, నోట్ బుక్స్, తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ లోపు ఆసక్తి కలిగిన వారు నేరుగా మినీ గురుకులానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇన్చార్జి హెచ్ఎం సెల్ నెంబర్ 9381153893 సంప్రదించాలని కోరారు.

## మొక్కు తీర్చుకున్న తెదేపా శ్రేణులు....




అక్షర్ విజేత ఎడ్లపాడు

యడ్లపాడు రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాన్యశ్రీ ప్రత్తిపాటి పుల్లారావు 2024 శాసనసభ ఎన్నికలలో అఖండ మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా మండలంలో ని బోయపాలెం గ్రామంలో ఆదివారం స్థానిక పోలేరమ్మ దేవస్థానం వద్ద గ్రామ తెలుగు దేశం పార్టీ శ్రేణులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ రాజా ఆ హమ్మద్ ,పార్టీ నాయకులు బద్దుల చిన్న వీరయ్య బద్దుల చిన్న బ్రహ్మయ్య బద్దుల బాబురావు మరియు గ్రామ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ళ మీద రామోజీరావు చిత్రం వేసిన రామకోటి రామరాజు

### అక్షర యోధునికి ఘననివాళి అర్పించిన రామకోటి సంస్థ



అక్షర విజేత గజ్వేల్ :-

అక్షర యోధుడు రామోజీరావు చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి, అక్షరాన్ని ఆయుధంగా మలిచి, సమాజ శ్రేయస్సుకు నిరంతరం పరితపించిన మహా వ్యక్తి రామోజీరావు అన్నారు. ప్రజల పక్షాన నిలిచి సేవే లక్ష్యంగా ఆపన్న హస్తం కోసం ఎదురుచూసిన వారికి అండగా నిలిచాడన్నాడు. ప్రతి రంగంలో తనదైన ముద్ర వేసిన గొప్పవ్యక్తి రామోజీరావు అన్నారు.

విజేత
సోమవారం జూన్ 10,2024
హైదరాబాద్



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION



## ఇన్స్పెక్షన్ బంగ్లాలో గిరిజన సంఘం నాయకుల సమావేశం



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ స్థానిక ఐబీ లో గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు కేతావత్ బాబురామ్ నాయక్ గిరిజన సంఘాల జేఏసీ నాయకులు అశోక్ రాథోడ్ కొర్ర లకపతి వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తూ ఆర్థికంగా దెబ్బతీసి తండాలను గూడాలను ఎక్కడ కూడా అభివృద్ధి చేయకుండా ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను డబుల్ బెడ్ రూమ్ కి మరి కాళేశ్వరానికి కేటాయించుకుంటూ తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఫామ్ హౌస్ కి పంపిన ఘనత లంబాడి సామాజిక ఘనత వర్గానిది, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలి రిజర్వేషన్ ఇచ్చిన గిరిజన బిడ్డలలో వెలుగునిచ్చిన ఇందిరాగాంధీ రుణం తీర్చుకోవాలని సామాజిక న్యాయం అనే నినాదంతో ప్రజాపాలన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని రెడ్ల రాజ్యం చేస్తున్నాడని ఇతర పార్టీలనుంచి వచ్చిన వారికి ఎంపీ టికెట్లు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి సామాజిక న్యాయాన్ని ఎక్కడ న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ముఖ్యంగా మంత్రివర్గ విస్తారణలో లంబాడి సామాజిక వర్గానికి మొదటి విడతలో లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గం దక్కకపోవడంలో లంబాడి సామాజిక వర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది అయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో 8 నియోజకవర్గాలు లంబాడి సామాజిక వర్గం ఎక్కడైతే ప్రభావితం ఉన్న ప్రాంతంలో అక్కడ మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం లో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పీఠం కేటాయించి లంబాడి సామాజికానికి న్యాయం చేయాలి . లేనియెడల పార్టీలకతీతంగా కుల సంఘాలు అన్నీ కలిసి కార్యక్రమం సిద్ధం చేసి కాంగ్రెస్ పార్టీ పై పోరాటం చేస్తామని గుర్తు చేస్తున్నాము.. ఈ కార్యక్రమంలో కే గణేష్ నాయక్, నాగరాజు,, ఈ రమేష్,నందులాల్, సూర్య, బాలోజీ, రాజు, కిషన్, రాజు, నాగరాజు, రాజు పమార్,నరేష్,అఖిల్, మోహన్,నాగరాజు,శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## రావుల బాలమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు




అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తల్లి రావుల బాలమ్మ దశదిన కర్మ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రావుల బాలమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావుల నారాయణరెడ్డి కి ఇలాంటి సమయంలోనే గుండె ధైర్యం చేసుకుని ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య బొల్లారం సుదర్శన్ రెడ్డి, రామ్ రెడ్డి, బాల్ రెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డి, ముదిగొండ గోపి, కావలి మహేష్, ముంత రాజు, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, మంత్రి ముఖ్య అనుచరులు సోషల్ మీడియా ఇన్చార్జ్ నరసింహ మరియు నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాపూర్ పేపర్ కంపెని కాలుష్యం వల్ల వెదజల్లుతున్న దుర్వాసన

**పంట పొలాల్లోకి కాలుష్యం నీటిని విడుదల చేస్తున్న పరిశ్రమ యాజమాన్యం**

**కాలుష్యపు నీటి ద్వారా పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన**

**కాలువ ద్వారా మురికి నీరు నేరుగా మల్కాపూర్ చెరువులోకి**

**ఫిల్టర్ నీళ్ళ పేరుతో కాలుష్య పు జలాలను చెరువులోకి వదులు తున్న వైనం**

**రైతులకు సంబంధించిన ఎడ్లు కాలుష్య పు నీరు తాగి స్పృహ కోల్పోతున్నాయి**


**సైన్ బోర్డు లేకుండానే పరిశ్రమ నిర్వాహణ గుట్టలు గుట్టలుగా అట్టల స్టాక్**

**చూసి చూడనట్టు వ్యవరిస్తున్న అరికారుల పై పలు అనుమానాలు**

**పొల్యూషన్ బోర్డు కి పిర్యాదు చేసినా తూ తూ మంత్రంగ తనిఖీలు**

**చర్యలు తీసుకోవాలని రైతుల తో పాటు సామాజిక కార్యకర్త మన్నె వేణు విజ్ఞప్తి**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని మల్కాపూర్ శివారులో గల సువర్ణ దుర్గ పేపర్ కంపెని వల్ల దుర్వాసన వెదజల్లుతున్నది. పరిసర గ్రామాల ప్రజలు ఈ దుర్వాసన వల్ల మల్కాపూర్, తహెర్ ఖాన్ పెట్, తుర్కలఖానపూర్, ముచ్చెర్ల, నస్తీపూర్, దౌల్తాబాద్, కాసాల, రెడ్డిఖానాపూర్ సాదుల్లానగర్ పరిసర ప్రాంతాల్లో నివసించే గ్రామాల ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్నదని ఆయా గ్రామాల ప్రజలు విలేకరుల దృష్టికి తీసుక వచ్చారు. అట్టి కాలుష్యపు పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త మన్నె వేణు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఇటీవలే విజ్ఞప్తి చేసారు. నర్సాపూర్ నుండి సంగారెడ్డి వెల్లె ప్రధాన రహదారిపై ఉన్న పరిశ్రమకు కనీసం సైన్ బోర్డు కూడా కంపెని యాజమాన్యం ఇంతవరకు ఏర్పాటు చెయ్యలేదు. వేణు విలేకరులతొ మాట్లాడుతూ ప్రతిరోజు ఈ పరిశ్రమ ముందు నుండే అనేక వాహనాలు తిరుగుతాయని తెలిపారు. ఈ దుర్వాసన వల్ల ద్విచక్ర వాహనాలు నడిపేవారు వాసనకు తట్టుకోలేక అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ఊపిరి ఆడక అనేక మంది వాహన దారులు ఈ పరిశ్రమ వల్ల శ్వాస కోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని చెప్పారు. అసలే ఈ పరిశ్రమ ముందు ఉన్న రహదారి వాహనాల రద్దీకి అనుకూలంగా లేదని పరిశ్రమ కొరకు వచ్చిన భారీ నుండి అతిభారీ లారీలు నిలపడంతొ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వేణు గత మార్చి నెలలోనే ఉన్నతాధికారుల, పొల్యూషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు తూతూ మంత్రంగ తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారే తప్ప సరైన చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. చుట్టుపక్కల భూములు న్న కొంత మంది రైతులు కూడా ఈ పరిశ్రమ తీరు పై విలేఖరుల దృష్టికి తీసుక వచ్చారు. పరిశ్రమ ప్రహరీ గోడను అనుకోని సన్న చిన్నకారు రైతుల పొలాలు ఉన్నాయి. ఈ పరిశ్రమ లొ వాడిన మురికి నీరు కాలుష్యం వెదజల్లుతూ పంటపొలాల్లో కలుస్తుందన్నారు. దాని వల్ల వరి మడ్లలో పాకురు వచ్చి పంట అంత మురిగి పోతుందన్నారు. దీనితోవరి పంట దిగుమతి తక్కువ వచ్చి తమకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన చెందారు. పరిశ్రమ లొ వాడిన వృధా నీటిని యాజమాన్యం చాలా తెలివిగా పరిశ్రమ వెనుక భాగంలో ఉన్న ప్రహరీ గోడకు పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పరిచి ఎవరు గమనించని విదంగా నీటిని అక్రమంగ పంట పొలాల మీదుగా మల్కాపూర్ చెరువులోకి వదిలేస్తున్నట్టు చెప్పారు. ఇదే విషయాన్ని రైతులు పరిశ్రమ నిర్వాకులను ప్రశ్నించగ వారు చాలా తెలివిగా రైతులకు సమాధానం చెపుతున్నారని వారు చెప్పారు. ఫిల్టర్ నీటిని బయటకు వదిలేస్తున్నామంటూ కల్లబొల్లి కబుర్లు అమాయక రైతులకు చెప్పి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు. దాంతో చెరువులోకి కలుషిత నీరు చేరడంతో చెరువు నీరు కాలుష్యం అవుతున్నదని ఆవేదన చెందారు. ఆ చెరువు కాలుష్యపు చెరువు నీటిని పక్షులు, జంతువులు తాగి అనారోగ్యంతో మరనిస్తున్నట్టు రైతులు తెలిపారు. కాలుష్యం నీరు తాగి తమ ఎడ్లు ఊపిరి ఆడక స్పృహ కోల్పోయి కింద పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనె స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతుల తొ పాటు సామాజిక కార్యకర్త మన్నె వేణు విజ్ఞప్తి చేస్తున్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ మండలం కొమ్మపల్లి గ్రామానికి చెందిన వంగూరి మమత రాజు గౌడ్ కుమార్తె లాస్య, కుమారుడు వివేక్ గౌడ్ చిన్నారులను నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని దీవించారు.ఈ కార్యక్రమంలో చెవుల కృష్ణారెడ్డి,చింతపల్లి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ ఫోటోవీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి క్రికెట్ టోర్నమెంట్



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ స్థానిక కొండలరావు డిగ్రీ కళాశాల మైదానంలో ఈరోజు ఫోటో%డ% వీడియో గ్రాఫర్స్ వారు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా మూడు టీములు దేవరకొండ టౌన్ వరకు పాల్గొనగా, ఇందులో అసోసియేషన్ అధ్యక్షుడు మేదరి భాస్కర్ టీం విన్నర్స్ గా గెలవగా, రన్నర్సగా కర్నాటి నరేష్, సందీప్ టీం గెలుపొందినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం చేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వీరు నిర్వహించుకుంటున్న క్రికెట్ టోర్నమెంటు చాలా సంతోషకరమైనదని, వీరు గెట్ టుగెదర్ గా అందరూ కలసి ఇలా వయసుతో నిమిత్తం లేకుండా సంతోషంగా సరదాగా ఆడుకుంటూ ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. అలాగే గెలుపొందిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. దేవరకొండలో సరైన క్రీడాస్థలం లేక క్రీడాకారులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. క్రీడాకారుల కోసం కళాకారుల కోసం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేదరి భాస్కర్, ఉపాధ్యక్షులు సందీప్, ప్రధాన కార్యదర్శి సలీం, కోశాధికారి అల్లరి నరేష్, బాలరాజు, శివ, భాస్కర్, సంజీవ, జయ రాములు, ఏక్బాల్, రాము, జగదీశ్వర్, పౌల్ రాజ్ ,గోపాల్, హరిబాబు, సాయి, రాజు, చిన్న, రమేష్, నాగరాజు, కళ్యాణ్, మహేష్, ప్రసాద్, మల్లేష్, ఫోటోగ్రాఫర్స్, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలి మాజీ మంత్రి హరీష్ రావు

## ఆయిల్ ఫామ్ హబ్ గా సిద్దిపేట





అక్షర విజేత నంగునూర్:-

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలోని రైతు తిప్పని నాగేందర్ ఆయిల్ ఫామ్ తోటలో తొలి క్రాఫ్ ను మంత్రి హరీష్ రావు పాల్గొని గొలలు కోసి ప్రారంభించడం జరిగింది అనంతరం మాజీ మంత్రి హరీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమై రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతూ సన్న వడ్ల కు మద్దతు ధర విషయంలో క్లారిటీ ఇవ్వకుండా మోస పూరిత ధోరణి అవలంబిస్తుందని అదేవిధంగా రైతులకు రైతుబంధు సహాయం అందించకుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తుందని అదేవిధంగా పచ్చి రొట్టె ఎరువులు జీలుగా, జనుము విత్తనాలు సకాలంలో అందని అందించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని మండిపడ్డారు, తక్షణమే రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరడం జరిగింది కెసిఆర్ ప్రభుత్వంలో కాలేశ్వరం జలాలతో, 24 గంటల ఉచిత విద్యుత్తు రైతులకు ఎంతో మేలు చేసింది అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు శర్మ , మాజీ ఎంపీపీ జాప, శ్రీ కాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిహెచ్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య బద్దిపడగ కృష్ణారెడ్డి పలు గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయంలో 19వ వార్షికోత్సవం వేడుక.



అక్షరవిజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రం లోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయంలో 19 వ వార్షికోత్సవ సందర్భంగా పూజలు హెూమం నిర్వహించడం జరిగింది. పూజారులు శివయ్య, శివప్రసాద్ ల చేతుల మీదుగా ఆలయ చైర్మన్ నాయిని మాధవ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెూమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి దంపతులు,రంగారెడ్డి దంపతులు, ఊరే నరేష్ దంపతులు, రచమళ్ళ నర్సింహా దంపతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలా బుచ్చిరెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి, ఆకుతోట లక్ష్మీనారాయణ, చందా ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండల అభివృద్ధి పై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలి.. సామేలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
మధిర నియోజకవర్గం అభివృద్ధి సమీక్ష సమావేశం సందర్భంగా మధిర మల్లు బట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎర్రుపాలెం తెలుగుదేశం మండల అధ్యక్షుడు దోమందుల సామేలు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం సామెలు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామానికి ప్రభుత్వ నిధులు అందే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో సిసి రోడ్లు కొరత ఉన్నదని వాటిని త్వరతగతిన పూర్తి చేసి ప్రగతి పథంలో ముందు ఉంచాలన్నారు.వెంకటాపురం నుండి గట్ల గౌరారం వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని, సత్యనారాయణపురం, వెంకటాపురం, రాజుపాలెం రెవెన్యూ 81 సర్వే నంబరు లో 58వ సర్వే నంబరు భూముల సమస్యల గూర్చి రైతుల పక్షాన అన్ని విషయాలు కూలంకషంగా పరిశీలన చేసి దరఖాస్తు పూర్వకంగా ఉప ముఖ్యమంత్రి బట్టికి అందజేశారు.తమ ఆధీనంలోని భారీ మొత్తంలో నిధులు సమకూర్చి మండల సర్వతోన్నత అభివృద్ధికి పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు.సామెల్ తో పాటు మండల తెలుగుదేశం నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో (5322) కేసులు పరిష్కరించబడినాయి



అక్షర విజేత సిద్దిపేట
జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న కేసులలో ఐపీసీ కేసులు (652)ఈపెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర పెట్టి కేసులు (4670) మొత్తం కేసులు (5322) పరిష్కరించబడినాయి ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని కమిషనర్ అభినందించారు.త్వరలో కోర్టు సిబ్బందికి రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.

# చెస్ మెదడుకు మేత లాంటిది

## చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరాజ్ ఉర్ రెహమాన్



అక్షర విజేత
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : ఆదివారం రోజు %దీ+ఖా% కార్యాలయంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ %ఖ%-9,11,13,15 అండ్ ఓపెన్ %శీ% అల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్లో గెలిచినా వారికి బహుమతులు చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరాజ్ ఉర్ రెహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ ఈగ కనకయ్య ,జిల్లా అధ్యక్షుడు ఎస్. సంపత్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరాజ్ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ పిల్లలు చెస్ సద్వినియోగం చేసుకోవాలని,చెస్ మెదడుకు మేత అని,చదరంగం ప్రపంచ ఆటలలో ప్రఖ్యాతి వహించందని,ప్రపంచ వ్యాపితంగా కోట్ల మంది చెస్ ఆడుతున్నారని,చెస్ ఆటతో మేద శక్తి,విజ్ఞాన పరిజ్ఞానం, వ్యూహాత్మకత,కళనైపుణ్యం కలిసి ఉంటాయని అన్నారు,ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్, యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేసరి ఆంజనేయులు గౌడ్, చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్,ప్రధాన కార్యదర్శి కల్పన,జాయింట్ సెక్రటరీ ఎం. రవీందర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి సమ్మయ్య,ఎం. తిరుపతి, శృతిక,కోశాధికారి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

%ఖ%-9 లో గెలిచిన వారు.
1. %ూ% దేవాన్స్.
2. %వీ%. శ్రీతన్
3. %ూ%. సహర్ష
4. %ఖ%.తన్విక

%ఖ%-11లో
1. %దీ%. భార్గవ్
2. కార్తికేయ చారి
3. %ూ%. మేఘన
4. %వీ%.క్రిషిక

%ఖ%-13లో
1. %ణ%. జాన్సన్
2. %జు% కౌశిక్
3. %ూ%. వల్లబ్

%ఖ%-15లో

1. %చీ% సాయి వర్షిత్
2. %ు%. రుద్ర ధృవన్
3. %వీ%. ప్రహర్ష వర్ధన్

ఓపెన్ %శీ% అల్ లో గెలిచిన వారు..

1. %జు%. యశ్వంత్
2. %ూ%. శివ కృష్ణ
3. %ూ%. నవనీత్
4. %ూ%. సత్య...

# జోరందుకున్న వ్యవసాయ పనులు

## బిజీబిజీగా రైతాంగం





అక్షర విజేత, మరికల్/ధన్వాడ: ధన్వాడ మండల కేంద్రంలో రోహిణి కార్తె ఆరంభం నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా సరైన సమయంలో వర్షాలు పడడంతో రైతంగం వ్యవసాయ పనులతో ముందుకు సాగడం జరుగుతుంది. గత రెండు మూడు రోజుల నుంచి వర్షాలు పడడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది రైతులు తమ వ్యవసాయ పొలంలో బిజీబిజీగా కనిపించారు. కొంతమంది రైతులు ఇప్పటికే సిద్ధం చేసుకున్న దుక్కులతో పత్తి విత్తనాలు పెట్టడం జరిగింది మరి కొంతమంది రైతులు దుక్కులతో విత్త దానికి అచ్చులతో వేసుకొని మరి కొంతమంది రైతులు దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. ఎక్కడ చూసినా రైతులు వ్యవసాయ పొలాల్లోనే కనిపిస్తున్నారు నిన్న మొన్నటి వరకు పత్తి విత్తనాలు కావాలా వద్ద అని సందేహం లో ఉన్న రైతులు ఒక్కసారిగా వర్షాలు కురవడంతో విత్తనాలు దుకణాల బాట పట్టారు. ఇప్పటినుంచి రైతులకు వారి పంట పొలాల అవసరాలకు కూలీల అవసరం పడటంతో కూలీలకు రోజుకు 500 నుండి 800 వరకు ఇవ్వాలని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వంగూరి మమత రాజు గార్ల కుమార్తె,కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవ వేడుకల్లో హాజరై చిన్నారులను ఆశీర్వాదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్,ఎంపీపీ బిక్కు నాయక్, ధనలక్ష్మి బాల నారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అంజన్న సేవలో అడ్లూరి లక్ష్మణ్



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వెద పండితులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ఏఈఓ అంజయ్య ,శ్రీనివాస్ శర్మ, అర్చకులు,అధికారులు మండల కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు





అక్షర విజేత సిద్దిపేట
జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో 21 కేంద్రాల్లో నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మరియు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల జిల్లా నోడల్ అధికారి జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ లు వేరువేరుగా సందర్శించి పరీక్షల పనితీరును, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన వసతులను, సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ పరిశీలించిన పరీక్ష కేంద్రాలు వికాస్ హై స్కూల్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ఇందూరు ఇంజనీరింగ్ కాలేజ్ లలో నిర్వహిస్తున్న పరీక్షను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లాలో మొత్తం 8230 మంది అభ్యర్థులను టీజీపీఎస్సీ కేటాయించగా వారిలో 81.38 శాతంతో 6705 మంది పరీక్షకు హాజరై పరీక్ష రాశారని, 1534 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు.

## నేటికీ ప్రారంభం కానీ ధన్వాడ బస్టాండ్ పనులు

### ధన్వాడ లో అసంపూర్తిగా వదిలివేసిన బస్టాండ్ పనులు



అక్షర విజేత, మరికల్ /ధన్వాడ:
ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ పట్టణంలో అసంపూర్తిగా వదిలేసిన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు ఇకనైనా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో పేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి తన కోటా నుంచి రూబీ 50 లక్షలు కేటాయించారు శాసనసభ ఎన్నికల ముందు వరకు చురుకుగా సాగిన పనులు తర్వాత ఆగిపోయాయి, పనులు చేపట్టిన బారసా నాయకులు చేసిన మేరకు బిల్లులు చెల్లిస్తే అర్ధాంతరంగా వదులుకోవడానికి సిద్ధమయ్యారు. ఈ ఎన్నికల కోడ్ పేరుతో జాప్యం చేస్తూ వచ్చారు. ప్రస్తుతం కోడు సైతం ముగిసింది. ఇకనైనా పనుల్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ధన్వాడ మండల ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రయాణికులు బస్సుల కొరకు వేచి చూడడానికి బస్టాండ్ లేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఏ ఈ ప్రవీణ్ కుమార్ తో మాట్లాడక గుత్తేదారు పై పనులు చేపట్టాలని ఒత్తిడి చేస్తున్నామన్నారు. ఒకవేళ పనులు ప్రారంభం చేయకపోతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డ



అక్షర విజేత పటాన్చెరు
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ, ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఆర్ఐ ఆనంద్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సంక్షేమ సంఘం భవనానికి సంపూర్ణ సహకారం అందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ను అభినందించారు. అనంతరం.. బీరంగూడ లోని గోశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి..
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోనీ వివిధ గ్రామాలలో రంగాపురం గ్రామానికి చెందిన ఇంజపెల్లి శ్రీనివాస్, కడారి ఐలమ్మ, ఆకుతోట సుధాకర్, ఇసిపేట గ్రామానికి చెందిన యారా పెద్ద రాజిరెడ్డి, ఆనందపు లచ్చుమ్మ లా వాళ్ల కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలను ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే అన్ని విధాల ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని వారికి భరోసా కల్పించి వారికి ప్రగడ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తది తరులు పాల్గొన్నారు

## ఆసరా పెన్షన్లలో అక్రమాలు పట్టించుకోని అధికారులు. కోటీశ్వరులైన వారు లబ్ధిదారులు... నిద్ర వ్యవస్థలో అధికారులు,.



అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
మరికల్ : గత బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో గ్రామస్థాయిలో ఆసరా పెన్షన్ల లబ్ధిదారులు నిరుపేదలకు వర్తింపజేయకుండా రాజకీయ పలుకుబడిలో భూములున్నవారే గాకుండా లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారే లబ్ధి పొందుతూ ఉన్నారని నారాయణపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ ఆరోపించారు. ఆదివారం మరికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని ప్రతి గ్రామంలో 10 ఎకరాల భూములు ఉన్న లబ్ధిదారులు ఇందులో మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కూడా పెన్షన్లు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో భర్తలు ఉండి కూడా చనిపోయినట్లు ఆడవాళ్లు పెన్షన్లు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నారాయణపేట జిల్లాలో నేటికీ అనేక గ్రామాలలో నిరుపేదలకు 10 శాతం వరకు ముసలివారికి ఆసరా అందడం లేదని ఆయన ఆరోపించారు. గ్రామాలలో వితంతువులు ఒంటరి మహిళలను గుర్తించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా పలు గ్రామాలలో ఒకే ఇంట్లో ముగ్గురికి ఇద్దరికీ ఆసరా పింఛన్లు అందుతున్నాయని నిరుపేదలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో చేతివాటం చూపించారని రాజకీయపరంగా వత్తుళ్ల వల్ల అక్రమాలు చోటు చేసుకున్నాయని చర్చించుకుంటున్నారని ఆయన వివరించారు. పలు గ్రామాలలో అర్హత గల నిరుపేదల లబ్ధిదారులకు ఆసరా పొందలేక పోతున్నారని వాపోతున్నారు. వృద్ధులు వితంతువులు చేనేత గీత మానసిక వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లను గ్రామాలలో సంతానం లేని కుటుంబాలను కూడా గుర్తించి ఆసరపించను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు . ఒంటరి మహిళలు, వితంతువు మహిళలు లబ్ధిదారులలో చాలావరకు గ్రామాలలో అక్రమాలు జరిగాయని అటువంటి వారిని సమగ్ర విచారణ జరిపించాలని అర్హులైన వారికే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పేట జిల్లాలోని కొన్ని గ్రామాలలో కార్లు,మోటార్స్, ఉన్న కుటుంబాలకు ఆసరా పింఛన్లు అందిస్తున్నారని నిరుపేదలు గుర్తించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆసరా పింఛన్లు అందించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసిన అధికారులు వాటిని తుంగలో తొక్కి రాజకీయ పలుకుబడి ఉపయోగించిన వారికే లోగుట్టుగా ఇష్టరాజ్యంగా అమలు చేశారని విమర్శలు చాలా ఉన్నాయి అన్నారు. నారాయణ పేట జిల్లాలోని ప్రతి గ్రామంలో పలు కోణాలలో సమగ్ర విచారణ జరిపిస్తే ఇలాంటి అక్రమాలు బయటపడతాయని ఆయన వివరించారు.పలు గ్రామాలలో ఇంకా అర్హత గల ముసలివారు చాలావరకు ఉన్నారని ఆసరా పింఛన్ల కోసం దీనంగా ఎదురు చూస్తున్నారని ఆయన వివరించారు ఇంతటి కంప్యూటర్ పరిజ్ఞానం పొందిన పలు ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న అవినీతి అక్రమాలను అరికట్టలేక అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా నారంపేట జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న వాళ్లకే పెన్షన్లు అందజేస్తున్నారని, అర్హత ఉన్న పెన్షన్లు రాని వారిని గుర్తించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో అర్హత లేని వారానికి అందజేస్తున్న పింఛన్లను తొలగించి అర్హత ఉన్న వారికి పింఛన్లు అందేలా చూడాలని ఆయన నారాయణపేట జిల్లా కలెక్టర్ మండల ఎంపీడీవో అధికారులను ఆయన కోరుతున్నారు. లేనియెడల అరుణ వృద్ధుల అధ్వారంలో సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం......

### 1998-99 .ఎస్,ఎస్,సి,బ్యాచ్, మరికల్.....



అక్షర విజేత:, మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మరికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం సూర్యచంద్ర ఫంక్షన్ హాల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పరిచయ కార్యక్రమం నిర్వహించుకుని,అల నాటి పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషపడ్డారు. అదేవిధంగా తమతో చదివి ప్రస్తుతం స్వర్గస్తులైన తమ మిత్రులను మరియు తమకు పాఠాలు బోధించి ప్రస్తుతం స్వర్గం ప్రాప్తిరస్తులైన గురువులను గుర్తుచేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బుచ్చన్న, భాస్కర్, వెంకటయ్య, లక్ష్మీనారాయణ, తిరుపతయ్య, శ్రీనివాసులు, సరళ కుమారి, లక్ష్మి, సదన్ రావు, బాలరాజ్ , వినతమ్మ, మంజుల, జ్యోతి,ఎం.టి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, భద్రప్ప, కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం జయప్రదం రావడానికి తోడ్పడిన తమ తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు, అదేవిధంగా వేదిక పైకి వచ్చి తమ యొక్క పరిచయ కార్యక్రమంలో భాగం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య, ఎల్లయ్య, సింహాచలం, శివ శంకర్, శివారెడ్డి, కె.బి.ఆర్ గౌడ్, వెంకటయ్య ఆర్మీ, రాఘవ,ఎండి.కతాల్,రాధిక, హుస్సేన్, నాగరాణి,ముకుందా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, హరిబాబు, ఎండి.ఖదీర్, అనురాధ, కాజా (బాబ),యాదమ్మ, మంజుల, జయమ్మ, హరిబాబు, స్వప్న, కవిత, సుజాత, సురేఖ, రాణి,తదితర 1998-99 బ్యాచి పూర్వ విద్యార్థులు, విద్యార్థినీలు ఈ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గజ్వేల్ 2003-04 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత గజ్వేల్ :-
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గజ్వేల్ 2003-04 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు కోదండరాములు శర్మ సార్ సంజీవరెడ్డి జయపాల్ రెడ్డి మరియు విద్యార్థులు వారి అనుభవాలు పంచుకున్నారు. ఉపాద్యాయులకు శాలువలు , మెమోంటోలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులతో కలుసుకోని అప్పటి పాఠశాల జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడంచాలా సంతోషంగా ఉందన్నారు. పదో తరగతి పూర్వ విద్యార్థుల తో ఉపాధ్యాయులు ఒకే చోటకు అందరం కలుసుకోవడం మంచి అనుభూతిని ఇస్తుందన్నారు. అమృతప్రాయంగా ఉంది సిద్దిపేట జిల్లాలో మంచి ఫలితాలను పేరు ఉండేది. పోటీతో ఇక్కడ చదువుకోవడానికి వచ్చేవారన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న తమ విద్యార్థులను చూసి చాలా గర్వముగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు, తమను గుర్తుంచుకొని మళ్ళీ ఈ కార్యక్రమనికి పిలిచినందుకు ఉపాధ్యాయులు ఆనందంగా ఉందని, భవిష్యత్ లో కూడా విద్యార్థినివిద్యార్థులు ఇలాగే ఐక్యమత్యముగా ఉండి తమ స్నేహం కొనసాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు పండిత్ కోదండరాములు, సంజీవరెడ్డి, వెంకట్ రమణ శర్మ జయపాల్ రెడ్డి,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామోజీరావు పార్థివదేహానికి సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే నివాళులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు పార్థివదేహానికి ఆదివారం సిర్పూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఆయన మాట్లడుతూ. పత్రికా రంగం, సినిమా రంగంలో ఎంతో మందికి ప్రత్యక్షంగాపరోక్షంగా ఉపాధి కల్పించి ఆదుకున్నారన్నారు. రామోజీరావు మరణం పత్రికా, సినీ రంగానికి తీరని లోటు అనివారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ సమావేశం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని శిశుమందిర్ హైస్కూల్లో ఆదివారం ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు శివ నాయర్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల రిటేర్డ్ అయిన ముగ్గురు జవాన్లను అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు తమ అసోసియేషన్ కు స్థలం కెటాయిస్తామని హామీ



విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

సోమవారం జూన్ 10,2024

## ప్రభుత్వ కార్యాలయంలో స.హ చట్టం 2005ద్వారా బోర్డులు ఏర్పాటు చేయాలి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వ కార్యాలయంలో స.హ చట్టం 2005ద్వారా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆ చట్టం రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం డిమాండ్ చేసారు. నగరంలోని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 పైన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని చాలా వరకు ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ అధికారులు, ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజులలో సంబంధిత శాఖ వారిచే సమాచారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు అదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 12 అక్టోబర్ 2005లో వచ్చిన ఈ మహొూత్తరమైన చట్టం పేదవాడికి ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. సెక్షన్ 6(1) ప్రకారంగా ప్రతీ భారత పౌరుడు తమకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత అధికారులచే ఉచితంగా పొందవచ్చు అని అన్నారు. అలాగే త్వరలోనే నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో కమిటీలు నిర్వహించి, ఆయా మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేయడంలో తమ కమిటీ ముందుంటుందని అన్నారు. అలాగే ఆసక్తిగల యువతీ, యువకులు ఈ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీలో సభ్యులుగా చేరావచ్చని అన్నారు. మరింత పూర్తి సమాచారం కొరకు సమాచారా హాక్కు చట్టం పరిరక్షణ కమిటీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులను సంప్రదించగలరని కోరుతున్నాము. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యలో రాణించి ప్రజలకు సేవ చేయాలి.

**-నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కి సన్మానం**

**-టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్. సీనియర్ జర్నలిస్టు, నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వైద్య విద్యలో రాణించి పేద ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్, సీనియర్ జర్నలిస్టు నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో జర్నలిస్ట్ మాధవరావు, సుధా జ్యోతి దంపతుల కూతురు ప్రణతి సిందేను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజ సేవలో జర్నలిస్టు పాత్ర పోషిస్తున్న మాధవరావు కూతురు ప్రణతి సిందే ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిజం లో ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ప్రణతి సిందే భవిష్యత్తులో వైద్యరంగంలో ఉన్నతంగా స్థిరపడి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తల్లిదండ్రులకు, జిల్లా ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యాకూబ్, లక్ష్మణ్, మహమ్మద్ ఖలీల్, గంధం దినేష్, కుమార్, మల్లికార్జున్, శ్రీనాథ్, తరుణ్, విద్యార్థిని తల్లిదండ్రులు మాధవరావు సిందే, సుధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాణిక్ బండార్ సమీపంలో గల కాకతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలతో పాటు, ఎస్.ఆర్ కాలేజీలో కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్లను పిలిపించి, బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 77.49 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 12833 మంది అభ్యర్థులకు గాను 9945 మంది పరీక్ష రాయగా, 2888 మంది గైర్హాజరయ్యారని వివరించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్ట్రాంగ్ రూమ్ నుండి కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు తరలించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ ఎస్కార్ట్ నడుమ తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు. పలు పరీక్షా కేంద్రాలను సైతం తనిఖీ చేశారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్షలు ముగిసాయి. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. కలెక్టర్ సూచనల మేరకు అభ్యర్థులకు ఉపయుక్తంగా ఉండేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద సమగ్ర వివరాలను, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలను క్షుణ్ణంగా తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు



కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షను 7 కేంద్రాలలో ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రెడ్డి డీఎస్పీ కరుణాకర్ పర్యవేక్షించారు. పట్టణ సీఐ శంకరయ్య, కౌటాల సీఐ సాధిక్ పాషా, ఎస్సైలు మహేందర్, మధుకర్ పోలీసులు భారీ బందేబస్తు ఏర్పాటు చేశారు.

## 'మెగాస్టార్ ఫ్యాన్ చిత్రం' పోస్టర్ ఆవిష్కరణ



అక్షర విజేత విశాఖ బ్యూరో::మేగాస్టార్ చిరంజీవి సమాజానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రం నిర్మాణం చేశామని నటుడు, క్రాంతి పిక్చర్స్ అధినేత ఎన్ వి రెడ్డి అన్నారు, అల్లుడు ప్రొడక్షన్స్ బ్యానర్ పై కిరణ్ వారియర్ దర్శకత్వంలో లుక్స్ రాజ్ హీరోగా, సోనీ రెడ్డి హీరోయిన్ గా, అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం పోస్టర్ ను ఆదివారం క్రాన్ క్రాంతి పిక్చర్స్ కార్యాలయంలో ఆవిష్కరించారు, దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి పిక్చర్స్ అధినేత ఎన్వి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో చీడపురుగులను ఏరివేయాలన్నదె కదగా ఈ చిత్ర నిర్మాణం జరిగిందని అన్నారు, అలాగే తాను ఈ చిత్రంలో ఒక ముఖ్య పాత్రలో నటిస్తున్నట్లుగా తెలిపారు, దర్శకుడు కిరణ్ వారియర్ మాట్లాడుతూ కేవలం చిరంజీవి అభిమానులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలను ఈ చిత్రం ఆకట్టుకుంటుందని అన్నారు, ఇప్పటికే ఈ చిత్రం పాటలు రిలీజ్ ఐ అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని ముఖ్యంగా ఈ చిత్రం అని పేర్కొన్నారు, కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకుడు అక్రమాన్ని వెంకట్రావు, సత్తి రామకృష్ణారెడ్డి, నిర్మాత దర్శకుడు సత్యారెడ్డి, రావుజి, సిటీ చిరంజీవి ఫ్యాన్స్ యువత ప్రెసిడెంట్ వానపల్లి శ్రీనివాస్, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు అనకాపల్లి గల్లా కొండలరావు, ఉత్తరాంధ్ర చిరంజీవి యువత మాజీ గౌరవ అధ్యక్షులు శ్రీరామదాసు గోవింద్, గాజువాక చిరంజీవి యువత గౌరవ అధ్యక్షులు కొయిలాడ శ్రీనివాసరావు,ఇంకా విశాఖ లొ పలు ప్రాంతాల నుండి చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పై విచారణ జరపాలి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ పైన విచారణ చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ చేసిన అన్యాయ, అక్రమాల మీద విచారణ చేపట్టాలని నెల రోజులు ముందే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విచారణను మోస్ట్ అర్జంట్ ఎంక్వయిరీ అని ఆర్జెడి, వరంగల్ కు పంపడం జరిగిందని తెలిపారు. కానీ నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ మీద ఎటువంటి విచారణ చేపట్టకపోవడం, ఆర్.జే.డి, వరంగల్ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో విద్యార్థులను డైట్ కళాశాల ప్రిన్సిపల్ మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని మతపరమైన భేదాలు చూపెడుతున్నారని జిల్లా కలెక్టర్లకు విన్నవించడం జరిగిందన్నారు. అదే తరుణంలో పిడిఎస్.యు ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముందు, కళాశాలలో ధర్నాలు, వినతి పత్రాలు, రాష్ట్ర ఉన్నత అధికారులకు కూడా విన్నవించడం జరిగిందన్నారు. దాని మూలంగా నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన రెండు కమిటీలు డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీద విచారణకు వేయడం జరిగిందన్నారు. కానీ ఈ విచారణ, దాదాపు 34 సంవత్సరాలుగా ఇక్కన్నే తిష్ట వేసిన ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ ని మాత్రమే విచారణ చేయడం జరిగింది. ఫిర్యాదు ఎవరు ఇచ్చారో వారితోపాటు, విద్యార్థులను కూడా ఎటువంటి సమగ్ర విచారణ చేపట్టకుండా మాత్రమే విచారణ పూర్తి చేశారన్నారు. ఇష్టం వచ్చిన విధంగా నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. డైట్ కళాశాలలోనీ ట్రైనీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారికే అదనపు బాధ్యతలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. డైట్ కళాశాలల్లో ఒకేషనల్ స్క్రాప్ సామాన్లు పై అధికారుల అనుమతి లేకుండా అమ్మడం జరిగిందన్నారు. కళాశాలలోని చాలా వరకు చెట్లను అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా కొట్టి వేసి అమ్మడం జరిగిందన్నారు. ఈ విధంగా అనేక రకాలుగా విద్యార్థి ట్రైనీలను, సిబ్బందిని మానసికంగా వేధింపజేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డైట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీద చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, వివిధ కళాశాలల యందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. 41 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.



# గుర్తుతెలియని వృద్ధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్.

## ఆర్థిక సహకారం అందించిన పృథ్వీరాజ్

అక్షర విజేత పటాన్చెరు




నిత్యం సమాజ సేవలో ఉంటున్న %వీణ=% ఫౌండేషన్, వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇంద్రేశం సాయి కాలనీ సమీపంలో ఒక వృద్ధురాలు రోడ్డుపై పడి ఉంది అని గమనించిన స్థానికులు, పోలీసు వాళ్ళకి సమాచారం అందించగా, పోలీసులు వచ్చి ఎవరు అని విచారించగా వృద్ధురాలు అక్కడ యాజకురాలు అని ఉదయం నుంచి లేవకుండా పడి ఉందని తెలియడంతో, వృద్ధురాలు చనిపోయిందని నిర్ధారించి, %వీణ=% ఫౌండేషన్ సమాచారం అందించగా మృతదేహానికి అంతక్రియలు %వీణ=% ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, ఆసిఫ్ అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. అలాగే అంత్యక్రియలకు %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజుగారు ఆర్థిక సహకారం అందించడం జరిగింది

# .శ్రీరాంసాగర్'కు పూడిక శాపం

## -ప్రస్తుత నీటి నిల్వసామర్థ్యం 80.5 టీఎంసీలు

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :





జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కు పూడిక శాపంగా మారింది. రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాజెక్ట్ పరిధిలో పూడిక తీయిం చాలని రైతులు కోరుతున్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలు వరప్రసాదంగా భావిస్తారు. ప్రాజెక్ట్ ద్వారా 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రాజెక్టులో పూడిక పెరు గుతూ నిల్వసామర్థ్యం తగ్గుతూ వస్తుంది. ప్రాజెక్ట్ పరిధిలో నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీలు కాగా ప్రస్తుతం 80.5 టీఎంసీలకు పడిపోయింది. ఈ చొప్పున 50 ఏళ్లలో నీటి నిల్వ సామర్థ్యం 31.5 టీఎంసీలు తగ్గ డం గమనార్హం. ప్రాజెక్ట్ పరిధిలో మూడు ప్రధాన కాలువలు, కాకతీయ, సరస్వతి, లక్ష్మికాల్వలు ఉన్నాయి. కాకతీయ కాల్వ ద్వారా ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్తో పాటు నల్లగొండ జిల్లాలో పలు ప్రాంతాల్లోని భూములు సస్యశ్యామలమయ్యాయి. సరస్వతి కాల్వ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 35 వేల ఎకరాలు, లక్ష్మీకాల్వ ద్వారా నిజామాబాద్ జిల్లాలో 25 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఇవే కాకుం డా ప్రాజెక్టు ఆధారపడి అనేక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు ఆధారపడి ఉన్నాయి. మరోవైపు వర దలు వచ్చినప్పుడు వృథా వెళ్లే జలాలను వినియోగించుకునేందుకు ఇరిగేషన్ అధికా రులు వరద కాలువను నిర్మించారు. కాల్వను కరీంనగర్ సమీపంలోని మానేరు డ్యాంకు అనుసంధానించారు. 18లక్షల ఎకరాలకు సాగునీరందించాలనే మహాసంకల్పంతో 1963లో నాటి ప్రభుత్వం శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మించింది. కానీ ప్రస్తుతం కేవలం తొ మ్మిది లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రం జలాల స్థిరీకరణ జరిగింది. ఇంజనీర్లు ప్రాజెక్టులోని సిల్ట్ను తొలిగించేం దుకు వరదలు వచ్చినప్పుడు వరదనీటితో పాటు పూడిక బయటకు పోయేందుకు సిల్ట్ గేట్లను ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మించిన కొత్తలో వరదలు తక్కువగా రావడంతో గేట్ల వినియోగం జరగలేదు. క్రమంగా ఆ గేట్లు తెరుచుకోలేని స్థితిలోకి వచ్చాయి. 1994లో అప్పటి ఇంజినీరింగ్ అధికారులు సర్వే నిర్వ హించి ప్రాజెక్టులో 21,687 టీఎంసీల పూడి క చేరిందని గుర్తించారు. నిల్వసామర్థ్యం 91,319 టీఎంసీలకు పడిపోయిందని గుర్తించారు. కానీ పూడిక తీయించే పనికి మాత్ర మ పూనుకోలేదు. 2022లో చెన్నైకి చెందిన 'సికామ్' సంస్థతో నీటిపారుదల శాఖ అధికారులు మరోసారి సర్వే చేయించారు. నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు పడిపోయిందని నిర్ధారించారు. గతంలో ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ 6.30 టీఎంసీలు ఉండగా, తాజాగా డెడ్ స్టోరేజీ 5 టీఎంసీలుగా లెక్కిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రాజెక్టు నీటి నిల్వసామర్థ్యం మరింతగా పడిపోయే అవకాశం ఉంది. రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాజెక్ట్ పరిధిలో పూడిక తీయిం చాలని రైతులు కోరుతున్నారు.

# కార్మిక బాట కార్యక్రమం చేపట్టిన ఐఎన్టియుసి ఫెడరేషన్

**నాంది పలికిన ఐఎన్టియుసి ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం..!!**

**రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ నుండి మొదలు..!!**

**అన్ని రంగాల కార్మికులతో మమేకం అవ్వటమే ముఖ్య ఎజెండా..!!**

**చేతి వృత్తి కార్మికులకు మొదటి ప్రాధాన్యత..!!**

**స్వయంకృషియే ఆర్థిక వెసులు బాటుకు ఏకైక మార్గం..!!**

**పరిపక్వతగల పాలనకు చేయూత నిద్దాం అంటున్న ఫెడరేషన్..!!**

**ఐఎన్టియుసి ఫెడరేషన్ సభ్యులకు అడుగడుగునా వెన్నంటి ఉంటాం..!!**

**రేవంత్ కు అండగా రాహుల్ కు జతగా... కార్మిక శక్తిని కలిసికట్టుగా తెలియజెస్తూ..!!**

**అడుగుదాం... గత అరాచకాలను కడుగుదాం..**

అక్షర విజేత వీపనగండ్ల:



దేశంలోనే అగ్రగామిగా ఉన్న ఏకైక వ్యవస్థ కార్మిక రంగ వ్యవస్థ. కానీ అత్యంత దౌర్భాగ్యం చవిచూస్తున్న వ్యవస్థ కూడా కార్మిక వ్యవస్థనే. ఎందుకంటే ఇందుగలడు అందులేడు అనే సందేహం వలదు.. ఎందెందు వెదికినా అందందు గలడు అన్న నరసింహ స్వామి సాక్షి గా ప్రపంచంలో ఎక్కడ చూసినా కార్మికులు లేని రంగం ఏది లేదు. అటువంటి కార్మిక రంగానికి అన్ని విధాలా సౌకర్యాలు కల్పించిన దేశాలు ఆర్థికంగా, సామజికంగా ఎంతో ఎత్తుకు ఎదిగినవి. అదేవిధంగా ప్రపంచపటంలో మనదేశం అభివృద్ధి దశలో ఉన్నదేశంగా మాత్రమే ఉంది కానీ అభివృద్ధికి నోచుకోవటం లేదు. ఎన్నో సందర్భాలలో కార్మిక రంగానికి పెద్ద పీట వేసినప్పటికి కార్పొరేట్ రంగం తనకు సానుకూలంగా మార్చుకుంటుందే కాని కార్మికులకు వారి నిత్య అవసరాలకు సరిపడా మూల ధనాన్ని, శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇవ్వలేకపోతుంది. ఈ పరిస్థితికి కార్పొరేట్ రంగం పెద్దన్న పాత్ర పోషిస్తే రాజకీయ రంగం వంతుపాడుతుంటే కార్మికులు మాత్రం ప్రశ్నించలేని పనితనంలేని చేవలేని పనిముట్లుగా పూటగడుపుతున్నారే కానీ పనితనాన్ని పరిపక్వతను చూపేలక పోతున్నారు. ఈ పరిస్థితికి కారణం ఏదైనా కార్మికుల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పలు చట్టాలు చేసినప్పటికి అందని ద్రాక్ష పుల్లనా అన్న ఛందంగా ఇటు అధికారుల ఆశతో అటు కార్మికుల కాంక్ష ఎప్పటికి నెరవేరని కలగా మిగిలినది.

**రేవంత్ రెడ్డి మార్క్..**

తెలంగాణ స్వరాష్ట్ర సాధన అనంతరం ఎన్నో మార్పులు జరుగుతాయి అనుకున్న నేపథ్యంలో మార్పులకు అవకాశం వచ్చినా కొందరి స్వార్థం కార్మికుల లక్ష్యం నెరవేరని కలగా మిగిలింది. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణం చేయటానికి ముందురోజు స్వయంఉపాధికి పెద్ద పీట వేస్తానని చెప్పినమాట కార్మిక రంగంలో కొత్తఆశలు చిగురించేలా చేసింది. కావున కార్మిక రంగం బలోపేతమై సమస్యలు, కార్మికుల అవసరాలను చేతివృత్తుల ఇబ్బందులను ఎల్లవేళలా ఎప్పుడైనా తన దృష్టికి తీసుకొని వెళితే ఎక్కువ మొత్తంలో నిర్మాణాత్మక నూతన విధానాలు అమలు పరిచే అవకాశం సైతం ఉంటుంది.

అలాగే గత కొన్ని సంవత్సరాలనుండి ఐఎన్టియుసి ఫెడరేషన్ సైతం కార్మికుల అభివృద్ధికి వారి ప్రాపంచిక అభ్యున్నతికి మార్గం సుఘమం అవుతుందని జాతీయ అధ్యక్షులు స్వామినాద్ జైస్వాల్ ఆధ్వర్యంలో అనేక రాష్ట్రలలో నూతన కమిటీలతో దూసుకుపోతుంది.

అలాగే తెలంగాణ రాష్ట్రములో సైతం డాక్టర్ మురహరి బుద్దారం ఆధ్వర్యంలో ఉమ్మడి పది జిల్లాల్లో నూతన కమిటీ లకు శ్రీకారం చుట్టి దాదాపుగా నూతన కార్యవర్గ ఏర్పాట్లు సైతం విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మరింత చొరవతో కార్మికులకు మరింత చేరువై కార్మికరంగంలో ఉన్న సమస్యలపై వేగంగా స్పందించి పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలన్న లక్ష్యంతో కార్మిక బాట కార్యక్రమానికి నాంది పలకటం జరిగింది. కావున అన్ని రంగాల కార్మికులు మీ జిల్లాలలోని ఐఎన్టియుసి ఫెడరేషన్ అధ్యక్షులకు, సభ్యులకు అందుబాటులో ఉండి మీ సమస్యలను తెలియజేసి నట్టయితే ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్కారం జరిగేలా ఐఎన్టియుసి ఫెడరేషన్ చేదోడుగా ఉంటుందని కావున జిల్లాలోని నిర్మాణరంగా కార్మికులు, సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐఎన్టియుసి ఫెడరేషన్ తో కలిసి అడుగులు వేయాలని కార్మిక విధి విధానాలు సరైన మార్గంలో అమలు అయితే సుభిక్షమైన పరిపాలన జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని కార్మికులు ఆర్థికంగా బలపడితే ప్రభుత్వ మనుగడకు ఏ విధమైన అడ్డంకులు ఉండవని చాటి చెప్పేలా వడ్రంగి, ఎలక్ట్రిషన్, పెయింటింగ్, పెట్రోల్ పంప్, కులవృత్తులు, ఆటో రంగం, వ్యవసాయ రంగం, ఉపాధిరంగం, భవన నిర్మాణరంగం, సేవారంగం, ప్రభుత్వ పథకాల అమలు పరిచే కార్మికులు, హమాలీలు, దుకాణాలలో పనిచేసేవారు, ఇండస్ట్రియల్ రంగ కార్మికులు ఇలా అన్ని రంగాల కార్మికులు కలిసి రావాలని ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం పిలుపునిచ్చారు.

# ఇసుక తోడేళ్ళు తోడేస్తున్నారు

## అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేస్తారా..?

అక్షర విజేత/ పెంట్లవెల్లి



జటప్రోలు గ్రామం లో కృష్ణానది వాగు పరివాహ ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది మూడు పువ్వులు ఆరు కాయలు లాగా కొనసాగుతుంది అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిలో అక్రమ దందాను కొనసాగిస్తున్నారు, అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదా లేక నిజంగా అధికారులకు తెలియదా అని స్థానికులు అనుకుంటున్నారు,అప్పుడప్పుడు పోలీసు, అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేసినా ఇసుక వ్యాపారుల తీరు మారడం లేదు.నిత్యం ట్రాక్టర్లు, ద్వారా పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు ప్రభుత్వం ఇసుక కొరతకు చెక్ పెట్టేలా పలు మార్గదర్శకాలను జారీ చేసిన పట్టించుకోవడం లేదు ఇసుక రవాణాతో భూగర్భజలాలు పడిపోతున్నాయని సమీప రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ఇసుక రవాణాను అడ్డుకోవాలని కోరుతున్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో కాలం చెల్లిన పౌష్టికాహారం అందిస్తున్న వైనం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ



నియోజకవర్గంలో అంగన్వాడీలలో కాలం చెల్లిన పౌష్టికారం అందిస్తున్న సంఘటన వెలుగు చూసింది. బాల్కొండ మండల కేంద్రంలో గల అత్తర్ గల్లి లోగల అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు, బాలింతలకు, స్త్రీలకు అందజేసిన కోడిగుడ్లు కాలం చెల్లినవని స్థానికులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్తర్ గల్లీలో గల అంగన్వాడి కేంద్రంలో గడువు తేదీన కోడిగుడ్లను చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందజేసిన వాటి నుండి దుర్గంధం రావడంతో మహిళలు కాలం చెల్లిన కోడిగుడ్లని గ్రహించారు. ఒకవేళ దుర్గంధం రాకపోతే గడువు తీరిన కోడిగుడ్లను బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు అనారోగ్యం గురయ్యేవారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన అవినీతి, అక్రమ సంపాదన తీరు మారకపోవడం అంగన్వాడి కేంద్రంలో గడువుతీరిన కోడిగుడ్లను సరఫరా చేయడం నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీ.ఎం. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు కావడం తో అవినీతి, అక్రమాలు మానుకోవాలని, నీతి నిజాయితీగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అందిస్తూ సేవలు చేయాలని పదే పదే ప్రకటిస్తున్నప్పటికీ అధికారుల తీరు మారకపోవడం నిదర్శనంగా నిలిచింది. అంగన్వాడి కేంద్రాలలో సరఫరా చేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో, అంగన్వాడి ఐ సి డి ఎస్ అధికారుల పేరాశనో, కేంద్రాలను పర్యవేక్షించకపోవడం తెలియదు గాని, ప్రభుత్వ పథకాలు నీరు గారిపోయి అబాసు ఫాలో అవుతున్నాయి. ఒక బాల్కొండలోని కాకుండా బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో ,అన్ని గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాలను మండల సూపర్వైజర్లు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు గాని పర్యవేక్షించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారంసరఫరా చేసే కాంట్రాక్టర్ ఇచ్చే ముడుపులకు ఆశపడి మండల సూపర్వైజర్లు, ప్రాజెక్టు అధికారులు గానీ తెలిసిన తెలియనట్లుగా, వ్యవహరిస్తున్నారని, దీంతో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ఏమి చేయలేక, నోరు మెరిపితే మెదిపితే ఎక్కడ మందలిస్తారని భయంతో గడువు ముగిసిన పౌష్టికాలని అందజేస్తున్నట్లు మరి కొంతమంది వాపోతున్నారు. ఏది ఏమైనా గడువు ముగిసిన కోడిగుడ్లను సరఫరా చేసిన వాటిపై పూర్తిస్థాయి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ జరిపించి, అమ్మందికులపై కఠిన చర్యలు చేపట్టాలని, మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాలని సర్వత్ర స్థానికులు కోరుతున్నారు.

# కారు- బైక్ ఢీ

## -రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్మారం గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద కారు బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం. డిచ్ పల్లి గ్రామానికి చెందిన శంకర్, రాజమణి అనే దంపతులు ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై వ్యాపార పని నిమిత్తం నిజామాబాద్ కు వచ్చారు. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ధర్మారం బ్రిడ్జి వద్ద వెనక నుండి వస్తున్న కారు తగలడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న శంకర్ కు తీవ్ర గాయాలు కాగా రాజ మణికి స్వల్ప గాయాలయ్యాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుద్దపల్లిలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు శిబిరం నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన వెంటనే రెడ్ క్రాస్ అంబులెన్స్ నిజామాబాద్ వస్తున్న క్రమంలో మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులను రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది చూసి, వెంటనే 108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు. అంబులెన్స్ రావడం ఆలస్యం అయితే క్షతగాత్రుల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని వెంటనే అంబులెన్స్ లో తీసుకువచ్చి నిజామాబాద్ నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## మినర్వా గ్రాండ్ హెూటల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించిన వాణి జూనియర్ కళాశాల విద్యార్థులు



అక్షర విజేత మధిర (ఖమ్మం)
వాణి జూనియర్ కళాశాలలో 2003-05 సంవత్సరంలో చదువుకున్న ఆర్ట్స్ అండ్ సైన్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న హెూటల్ మినర్వా గ్రాండ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు అందరూ ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులందరినీ సన్మానించారు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరందరూ వివిధ రంగాల్లో స్థిరపడినందుకు చాలా సంతోషిస్తున్నామని ఈ పూర్వ విద్యార్థుల సమ్మేలానికి మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు....
ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ చాలా సంతోషంగా గడిపారు

## ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి.**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా అధ్యక్షులు బాలస్వామి**



అక్షరవిజేత,చారకొండ:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు-సవాలు అనే అంశంపై సోమవారం ఈరోజు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి పత్రికా ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వలసలను నివారించేందుకు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తే మళ్లీ ప్రజలు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర సదస్సుకు రాజ్యసభ సభ్యుడు శివ దాస్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.నాగయ్య, వెంకట్ రాముడు హాజరవుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర సదస్సుకు మండలంలోని ఉపాధి కూలీలు,మేట్లు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## మినీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

అక్షర విజేత మరిపెడ:-
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం (బాలికల) లో 2024- 25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని ఏవి రాజ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటవ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు 6 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఒకటవ తరగతిలో 30 సీట్లు, 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకులం ఉన్న మరిపెడ మండలానికి చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపికైన విద్యార్థినులకు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, బెడ్ షీట్స్, దుస్తులు, నోట్ బుక్స్, తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ లోపు ఆసక్తి కలిగిన వారు నేరుగా మినీ గురుకులానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇన్చార్జి హెచ్ఎం సెల్ నెంబర్ 9381153893 సంప్రదించాలని కోరారు.

## భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం పట్ల బిజెపి నాయకుల హర్షం

**భారీగా బిజెపి విజయోత్సవర్యాలీ**

**టపాకాయలు కాలుస్తూ, సీట్లను పంపిణీ చేసిన బిజెపి నాయకులు**





అక్షరవిజేత, పాపన్నపేట
భారతదేశ ప్రధానమంత్రిగా ముచ్చటగా మూడోసారి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ, కేంద్ర మంత్రులుగా జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో పాటు కేంద్ర క్యాబినెట్ లో మంత్రులు గా, సహాయ మంత్రులుగా న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రమైన పాపన్నపేటలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, భారీగా విజయోత్సవ ర్యాలీ ని నిర్వహించారు. మెదక్ లోక్ సభ సభ్యునిగా మొట్టమొదటిసారిగా ఎం రఘునందన్ రావు పార్లమెంటులో అడుగు అడుగుపెడుతున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ ని నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకైనా రఘునందన్ రావు మెదక్ వాణిని, బానిని దేశవ్యాప్తంగా పార్లమెంట్లో వినిపిస్తారని ఆశిస్తున్నట్లు పాపన్నపేట మండల బిజెపి అధ్యక్షులు బీకొండ రాములు ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్ లోని ప్రజల సమస్యలను, నియోజకవర్గ అభివృద్ధి కోసం రఘునందన్ రావు పార్లమెంట్లో తన గళం వినిపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బికొండ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ సర్పంచులు ఇమ్మానియేల్, సంజీవులు,చంద్రన్న,యువమోర్చా నాయకులు నరేష్, అశోక్, గిరిజన మోర్చా నాయకులు ప్రకాష్,కిచెన్, కిషన్, మోర్చా నాయకులు సాయిలు, లక్ష్మణ్, పాపన్నపేట పట్టణ అధ్యక్షులు క్రిష్టన్న ,దుర్గయ్య, ప్రసాద్,మండల జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్ తోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమవరం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల ఆత్మీయ సమావేశం....







అక్షరవిజేత,భీమవరం:
పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఒకటో పట్టణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతా రామ్ ఆధ్వర్యంలో విలేకరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతా రామ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో విశేష సేవలు అందించిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి శుభా కాంక్షలు తెలిపారు అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, ముఖ్యంగా భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, యనమదుర్రు వంతెనలకు అప్రోచ్ రోడ్లు నిర్మించాలని వెంటనే టిట్కో గృహాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేపట్టాలి వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అండగా నిలబడాలి అలాగే భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో సేవలందించిన ప్రజలందరికీ సిపిఎం సిపిఐ నేతలకు ప్రతి ఓటర్ కి కృతజ్ఞతలు తెలిపారు నిరంతరం నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం.

**గత 2019 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఎన్డీఏ**
కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇవ్వడం రానున్న రోజుల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం కావడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం అని ధీమా వ్యక్తం చేశారు అనంతరం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోడా దాసి సెల్వియా మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ బలోపేతం కావడానికి కృషిచేసిన ప్రతి ఒక్క ఓటర్ కి ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనం రవికుమార్ మాట్లా డుతూ 2019లో పోలిస్తే ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం కావడానికి తమ వంతు కృషి చేసిన పార్టీ నాయకులకి కార్యకర్తలకి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ గోదా వరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్య క్షులు చింత గుంట మహేష్ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ ఎ. వి రామరాజు మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోడాదాసి సేల్వియా పి.వి దుర్గారావు బి. గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి ప్రధానిగా మోడీ ప్రమాణం. తల్లాడలో ఘనంగా సంబరాలు.



అక్షర విజేత తల్లాడ:
కేంద్రంలో బిజెపి పార్టీ గెలిచి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం మహెూత్సవ సందర్భంగా తల్లాడలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. బిజెపి మండల నాయకులు పెరిక కిరణ్, చల్ల నరేష్, తమ్మిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, బిజెపి జిల్లా కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ బాలాజీ నాయక్, బిజెపి మండల కార్యదర్శి గాదె కృష్ణారావు, ధూపాటి భద్రరాజు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గడిచిన సంవత్సరాలు కాలంలో దేశ ప్రజలకు చేసిన మేలు గురించి పథకాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సంగీతం సాయిచందు, వాడవల్లి నాగేశ్వరరావు, వేము అశోక్, తాటికొండ నాగాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం విజయం



అక్షర విజేత గణపవరం
పేటనియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రస్తుత శాసనసభ్యులుగా ఎన్నికైన ప్రత్తిపాటి పుల్లారావు, అత్యధిక మెజార్టీ సాధించిన సంధర్భంగా సీతామహాలక్ష్మి అమ్మవారు వద్ద మొక్కులు తీర్చుకున్నషేక్ హుస్సేన్.. పెంట్యాల శేషగిరిరావు కొమాటినేని సాంబశివరావు ఓలేటి సురేష్ దామచర్ల కిషోర్ పెనుముల నాగేశ్వరరావు కూరపాటి వెంకట నరసరాజు కుమ్మరి అనంతయ్య రావిపాటి కోటయ్య.నార్ని కుసుమ హరినాథ్ బాబు మక్కపాడి నాగభూషణం ఎలవర్తి లీలా కృష్ణ,జుత్తు మోహన్ తెలుగు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్సై మోహన్ రెడ్డి

**ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఏడు లారీలు పట్టివేత**



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీర పరివాహక ప్రాంతాల నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఏడు ఇసుక లారీలను పట్టుకున్నట్టు బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. పట్టుకున్న ఇసుక లారీలను పోలీస్ స్టేషన్కు తరలించామని ఆయన పేర్కొన్నారు. అక్రమ ఇసుక లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం జూన్ 10,2024
హైదరాబాద్

# నారే గూడా గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు అక్రమ మైనింగ్.

**-స్మశాన వాటిక వెనకాల త్రవ్వకాలు.**

**-ఈ తవ్వకాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నావా...? లేవా...?**

**-రెండు ఎకరాల ప్రభుత్వ పొలంలో 16 ఫీట్ల లోతుతో మైనింగ్ తవ్వకాలు**

**-నిద్రమత్తులో ఉన్న అధికారులు.**

**-స్మశాన వాటికకు ఉన్న ఫెన్సింగ్ తీసి మరి త్రవ్వకాలు...?**

**-ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిన అధికారులు ఇంత తతంగం నడిచిన నిర్లక్ష్యం ఎందుకు...?**

**-ఈ మట్టి తవ్వకంలో అసలు సూత్రధారులు ఎవరున్నారు...?**

**-హరితహారం మొక్కలను తొలగించి మరీ త్రవ్వకాలు జరిపారు...?**

**-పెట్టిన మొక్కలను తొలగించడం న్యాయమా...?**

**-పూర్తి విచారణ జరిపించి సంబంధించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి**







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

నవాబుపేట్ మండల పరిధిలోని నారెగుడ గ్రామపంచాయతీ పరిధిలోని స్మశాన వాటిక వెనక సుమారు రెండు ఎకరాల పొలంలో 16 ఫీట్ల లోతుతో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపారని స్మశాన వాటికకు దగ్గర ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం... నారెగుడ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్మశాన వాటికకు హరితహారం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలములో స్మశాన వాటికకు ఆనుకొని కొంతమంది అక్రమంగా మట్టిని వారి ఇష్టానుసారంగా తొవ్వి ఈ స్థలము నుంచి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఇది తీసుకెళ్లిన మట్టిని దేనికి ఉపయోగించుకున్నారు అమ్ముకున్నారా...? వారి కాంట్రాక్ట్ అవసరాలకు వాడుకున్నారా...? తెలియదు కానీ ఈ ప్రభుత్వ స్థలాన్ని ఎవరికి తెలియకుండా త్రవ్వకాలు జరపడం ఎంత విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ త్రవ్వకాలకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చారా...? ఇవ్వలేదా...? వారికి తెలియాలి కానీ ఇంత తవ్వకాలు జరిపిన అధికారులు నిర్లక్ష్యం ఎందుకు వహించారు అనే విషయంపై సందిగ్ధం ఏర్పడిందన్నారు. ఏ ప్రాంతంలో ఏమి జరిగిందో తెలిసే ఈ పరిస్థితులలో ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిన అధికారులు నిద్రమత్తులో ఉన్నారా...? లేక ఈ మైనింగ్ వెనకాల ప్రజాప్రతినిధుల హస్తం ఉందా...? దీని వెనకాల ప్రభుత్వ అధికారులు ఉన్నారా...? అనే కోణంలో అనుమానాలు వస్తున్నాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన పాలకులు అధికారులు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారా అనే కోణంలో కూడా ఒకసారి ఆలోచించి ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలని తెలిపారు. గత ప్రభుత్వం హరితహారం కింద చెట్లను నాటితే ఈ స్మశాన వాటిక యందు ఉన్న హరితహారంలో సుమారుగా 20 గుంటల భూమిలో ఉన్న మొక్కలను తొలగించి ఈ విధంగా మట్టినితోవి ఇకనుంచి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు...? స్మశాన వాటికకు ఉన్న ఫెన్సింగ్ తొలగించి కడీలని ఒకచోట సమకూర్చి ఇంత పకడ్బందీగా దర్జాగా ఇంతతంగము నడుస్తున్న మరి అధికారులు దీనిలో ఎవరైనా పాలిభాగస్తులు ఉండి కిందిస్థాయి అధికారులను బెదిరించి ఈ తతంగం నడిపించారా అని అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. ఎందుకంటే గ్రామపంచాయతీ కార్యదర్శి అడిగితే ఇందులో నా ప్రమేయం ఏమీ లేదని ఈ సంఘటన నాకు తెలియకుండానే జరిగిందని బదులు జవాబు ఇస్తున్నారని తెలిపారు. ఈ లక్షల్లో వచ్చిన డబ్బు ఎక్కడ సమకూర్చబడింది...? దీని వెనక అసలు సూత్రధారులు ఎవరు కనిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికే ఉందని స్థానికులు తెలిపారు. ఇలాగే అధికారులు నిద్రమత్తులో ఉంటే స్మశాన వాటికను తొలగించి హరితహారం మొక్కలను తొలగించి అక్కడ ఉన్న స్థలాన్ని కబ్జా చేసి అమ్ముకునే అవకాశాలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిన ఈ గ్రామ పరిధిలోని స్మశాన వాటికను సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని ఈ మట్టి తవ్వకానికి పాల్పడిన వారందరిని గుర్తించి ప్రభుత్వం ఏదైతే చర్యలు తీసుకోబోతుందో ఆ చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చేతిలోకి పోకుండా కాపాడి గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలి మాజీ మంత్రి హరీష్ రావు

## ఆయిల్ ఫామ్ హబ్ గా సిద్దిపేట

అక్షర విజేత నంగునూర్:-

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలోని రైతు తిప్పని నాగేందర్ ఆయిల్ ఫామ్ తోటలో తొలి క్రాఫ్ ను మంత్రి హరీష్ రావు పాల్గొని గొలలు కోసి ప్రారంభించడం జరిగింది అనంతరం మాజీ మంత్రి హరీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమై రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతూ సన్న వడ్ల కు మద్దతు ధర విషయంలో క్లారిటీ ఇవ్వకుండా మోస పూరిత ధోరణి అవలంబిస్తుందని అదేవిధంగా రైతులకు రైతుబంధు సహాయం అందించకుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తుందని అదేవిధంగా పచ్చి రొట్టె ఎరువులు జీలుగా, జనుము విత్తనాలు సకాలంలో అందని అందించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని మండిపడ్డారు, తక్షణమే రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు కోరడం జరిగింది కెసిఆర్ ప్రభుత్వంలో కాలేశ్వరం జలాలతో, 24 గంటల ఉచిత విద్యుత్తు రైతులకు ఎంతో మేలు చేసింది అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు శర్మ , మాజీ ఎంపీపీ జాప, శ్రీ కాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిహెచ్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య బద్దిపడగ కృష్ణారెడ్డి పలు



గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ ముగిసినందున ఈ నెల 10 వ తేదీ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట

ఈనెల 10వ తేదీ సోమవారం నాడు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఒక ప్రకటన తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసినందున ఈ నెల 10 వ తేదీ సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సమాదాయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు ఈ అవకాశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మినీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

అక్షర విజేత మరిపెడ:-

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం (బాలికల) లో 2024- 25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని ఏవి రాజ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటవ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు 6 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఒకటవ తరగతిలో 30 సీట్లు, 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకులం ఉన్న మరిపెడ మండలానికి చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపికైన విద్యార్థినులకు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, బెడ్ షీట్స్, దుస్తులు, నోట్ బుక్స్, తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ లోపు ఆసక్తి కలిగిన వారు నేరుగా మినీ గురుకులానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇన్చార్జి హెచ్ఎం సెల్ నెంబర్ 9381153893 సంప్రదించాలని కోరారు.

# మొక్కు తీర్చుకున్న తెదేపా శ్రేణులు....



అక్షర్ విజేత ఎడ్లపాడు

యడ్లపాడు రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాన్యశ్రీ ప్రత్తిపాటి పుల్లారావు 2024 శాసనసభ ఎన్నికలలో అఖండ మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా మండలంలో ని బోయపాలెం గ్రామంలో ఆదివారం స్థానిక పోలేరమ్మ దేవస్థానం వద్ద గ్రామ తెలుగు దేశం పార్టీ శ్రేణులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ రాజా ఆ హమ్మద్ ,పార్టీ నాయకులు బద్దుల చిన్న వీరయ్య బద్దుల చిన్న బ్రహ్మయ్య బద్దుల బాబురావు మరియు గ్రామ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్బుబిళ్ళ మీద రామోజీరావు చిత్రం వేసిన రామకోటి రామరాజు

## అక్షర యోధునికి ఘననివాళి అర్పించిన రామకోటి సంస్థ



అక్షర విజేత గజ్వేల్ :-

అక్షర యోధుడు రామోజీరావు చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి, అక్షరాన్ని ఆయుధంగా మలిచి, సమాజ శ్రేయస్సుకు నిరంతరం పరితపించిన మహా వ్యక్తి రామోజీరావు అన్నారు. ప్రజల పక్షాన నిలిచి సేవే లక్ష్యంగా ఆపన్న హస్తం కోసం ఎదురుచూసిన వారికి అండగా నిలిచాడన్నాడు. ప్రతి రంగంలో తనదైన ముద్ర వేసిన గొప్పవ్యక్తి రామోజీరావు అన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,